పత్రికాప్రకటన కాకినాడ, 24.10.2018

జిల్లాలో ప్రత్తి సాగు చేసిన రైతులందరికీ 2018-19 సంవత్సరానికి ప్రభుత్వ ప్రకటించిన కనీస మద్దతు ధర అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు.

బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున తమ ఛాంబరులో భారతీయ ప్రత్తి సంస్థ (సిసిఐ), మార్కెటింగ్, వ్యవసాయ, రవాణా, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి 2018-19 సీజనల్‌లో రైతులు సాగుచేసిన ప్రత్తికి మద్దతు ధర కల్పనకు చేపట్టవలసిన కార్యాచరణను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018-19 సంవత్సరానికి నిర్థేశిత ప్రమాణాలతో బన్ని, బ్రహ్మ పింజ రకం ప్రత్తికి క్వింటాలుకు 5,450 రూపాయలు, యంఈసిహెచ్ పింజరకం ప్రత్తికి క్వింటాలుకుకు 5,350 రూపాయలు చొప్పున మద్దుతు ధరలు ప్రకటించిందన్నారు. ఈ కనీస మద్దతు ధరలు ప్రత్తి రైతులకు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 43 మార్కెట్ యార్డులు లేదా నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులలో ప్రత్యేక కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీలోని మార్కెట్ యార్డులో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నవంబరు మొదటి వారం నుండి ఈ కేంద్రం జిల్లాలో ప్రత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని ఆయన సిసిఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్తి సాగు విస్తీర్ణం, సాగు చేసిన రైతుల వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కనీస మద్దుతు ధర పొందేందుకు పాటించ వలసిన ప్రమాణాల గురించి రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రత్తి తేమ శాతం 8 శాతం మించ కుండా జాగ్రత్తలు పాటించే రైతులకు సూచించాలని, 8 శాతం మించిన ప్రతి ఒక శాతానికి 54.50 రూపాయలు చొప్పున ధర తగ్గిస్తారన్నారు. 12 శాతం మించి తేమ ఉన్న ప్రత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయడం జరగదని రైతులకు స్పష్టం చేయాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ప్రత్తికి చెల్లింపులను సిసిఐ ఆన్‌లైన్ ద్వారానే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుందన్నారు. ఇందుకు రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం తొలి రెండు పేజీల జెరాక్స్ కాపీలను కొనుగోలు కేంద్రంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. అలాగే రైతులు ఈ-క్రాప్ బుకింగ్‌లో నమోదై ఉండాలని, లేని వారు వ్యవసాయ శాఖ జారీ చేసిన సాగు ధృవీకరణ పత్రం లేదా రుణ అర్హత కార్డు తెచ్చుకోవాలని సూచించారు. పిఠాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రంలో ప్రత్తి నాణ్యత ప్రమాణాల పరిశీలన పరికరాలు, నిల్వ, రక్షణ వసతులు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే మద్దతు ధర పొందేందుకు రైతులు పాటించ వలసిన ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులు అందరూ ఒకే సారి కాకుండా విడతల వారిగా యార్డుకు ప్రత్తి తెచ్చేలా ప్రణాళిక సూచించాలన్నారు. కొనుగోలు చేసిన ప్రత్తికి చెల్లింపులు రైతులకు ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన జరిగేలా చూడాలని, కాటన్ మిల్లులతో టాగింగ్ చేసి కొనుగోలు చేసిన ప్రత్తిని ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని సిసిఐ అధికారులను కోరారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యల కొరకు అగ్నిమాపక శాఖను, ప్రత్తి రవాణాకు అవసరమైన వాహనాలు అందుబాయులో ఉంటాలని రవాణా శాఖను ఆయన కోరారు. దళారులు అవాంఛిత సమస్యలను సృష్టించకుండా శాంతిభద్రలను పరిరక్షించాలని పోలీస్ శాఖను కోరారు. ప్రత్తి కొనుగోళ్ల ప్రక్రియ, మద్దతు ధర అమలుకు కాకినాడ ఆర్‌డిఓను ప్రత్యేక అధికారిగాను, మార్కెటింగ్ శాఖ ఏడిని సమన్వయాధికారిగాను నియమించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలోని ప్రత్తి రైతులందరికీ కనీస మద్దతు ధరల లభించేలా చూడాలని జాయింట్ కలెక్టర్ అధికారులను కోరారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎస్‌వి శ్రీధరరావు, మార్కెటింగ్ శాఖ ఎడి కిషోర్, ఉపరవాణాకమీషనర్ సిరి ఆనంద్, సిసిఐ కాటన్ పర్చేజ్ అధికారి ప్రవీణ్, వ్యవసాయ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)